క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈ నెల 23న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ వరంగల్ డివిజన్ ఎస్ఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. పుప్పాలగుట్ట, ఏఎస్‌రెడ్డి నగర్, శివనగర్, రైల్వే ట్రాక్, గంగదేవి హోటల్, మసీదు ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



న్యూశాయంపేట: టి.రంజిత్‌కుమార్, మౌనిక దంపతులు తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా వరంగల్ మండల పరిధిలోని 3వ డివిజన్ పైడిపల్లి ఎంపీపీఎస్‌లో 122 మంది విద్యార్థులకు టై, బెల్టులను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బాదావత్ దస్రు, ఉపాధ్యాయులు శ్రీరాములు, శ్రీను, పద్మ, వసంత, అనిత, జన్ను పారిజాత, జన్ను సంపత్ పాల్గొన్నారు.

స్టీల్ వాటర్ బాటిళ్ల అందజేత



కాజీపేట అర్బన్: కాజీపేట మండలం అయోధ్యపురంలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను దాతలు గొర్రె మనీష్, శ్రీలేఖ దంపతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మన్నె చంద్రయ్య మాట్లాడుతూ మనీష్, శ్రీలేఖ దంపతుల కుమారుడు అశ్వద్‌నేవ్ జన్మదిన సందర్భంగా స్టీల్ వాటర్ బాటిళ్లు అందజేయగా, వాటిని మడికొండకు చెందిన బోగిని నాగరాజు మంగళవారం పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శారదాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



హన్మకొండ కల్చరల్: రుద్రేశ్వరస్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న శ్రావణ మాసోత్సవాల పూజలకు హాజరుకావాలని దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖను అర్చకులు ఆహ్వానించారు. ఈ మేరకు హనుమకొండ రాంనగర్‌లోని మంత్రి నివాసంలో ఆమెను వేయిస్తంభాల దేవాలయ ఈఓ ధరణికోట అనిల్‌కుమార్, ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, తదితరులు మంగళవారం కలిసి శ్రావణ మాసోత్సవాల ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ నెల 28న ప్రథమ సోమవారాన్ని పురస్కరించుకుని రుద్రహోమం, స్వామివారికి మహాన్నపూజ, మహాన్నప్రసాదాల వితరణలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

వ్యాపారులకు జరిమానా



సాక్షి ఎఫెక్ట్

కాజీపేట: కాజీపేట చౌరస్తాలో హోటళ్ల వ్యర్థాలను సైడ్ డ్రెయినేజీల్లో పారబోస్తూ పరిసర ప్రాంతాలను కలుషితం చేస్తున్న వ్యాపార సంస్థలపై మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. ఈ మేరకు రూ.5వేల జరిమానా విధించారు. హోటళ్ల వ్యర్థాలతో అనర్థాలు అంటూ సాక్షి దినపత్రికలో వచ్చిన కథనంతో మున్సిపల్ సీఎంహెచ్ఓ రాజారెడ్డి ఆదేశం మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌తో కలిసి మున్సిపల్ సిబ్బంది మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా చౌరస్తాలో ఉన్న కాలువల్లో వ్యర్థాలు పడవేయడం వల్ల కలిగే అనర్థాలపై వ్యాపారులకు ఎస్సై రవీందర్ కౌన్సెలింగ్ నిర్వహించారు.

లింక్డ్ ఇన్సూరెన్స్‌పై ఉద్యోగులకు అవగాహన



హన్మకొండ అర్బన్: కాజీపేట ఈపీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఉద్యోగుల లింక్డ్ ఇన్సూరెన్స్ పథకంపై మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును ప్రాంతీయ కమిషనర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్ పథకంలో చేరడం వల్ల ఉద్యోగులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ శివకేశ్ మీనా, అధికారులు పాల్గొన్నారు.

భవనమెక్కిన మొక్కలు!



తహసీల్ భవనంపై పెరుగుతున్న మొక్కలు



కాజీపేట సర్కిల్ కార్యాలయ భవనంపై..

కాజీపేట : కాజీపేట మున్సిపల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఉన్న పలు ప్రభుత్వ కార్యాలయాల భవనాలు హరితహారాన్ని తలపిస్తున్నాయి. సర్కిల్ ఆవరణలోని వివిధ కార్యాలయాల భవనాలపై పెరుగుతున్న పచ్చని మొక్కలు అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి దర్పణంలా నిలుస్తున్నాయి. గతంలో పచ్చదనం.. పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఒక రోజును ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రతకు కేటాయించే వారు. కాలక్రమేణా సదరు కార్యక్రమం అటకెక్కడంతో ఇలా వివిధ రకాల మొక్కలు భవనాల గోడలపై మొలచి ఏపుగా పెరిగి చెట్లుగా మారుతున్నాయి. వాటిని అధికారులు తొలగించి భవనాలను కాపాడాలని వివిధ పనుల నిమిత్తం ఆయా కార్యాలయాలకు వచ్చిన ప్రజలు కోరుతున్నారు.

రైల్వేస్టేషన్‌లో ఫీడింగ్ ప్రదేశాల ఏర్పాటు



ఫీడింగ్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న క్లబ్ ప్రతినిధులు

ఖిలా వరంగల్: వరంగల్ రైల్వేస్టేషన్ రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో తమ పిల్లలకు తల్లులు పాలు ఇచ్చేందుకు నాలుగు ఫీడింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆ ప్రదేశాలను రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ప్రతినిధులు డాక్టర్ శరత్‌బాబు, డాక్టర్ హరిరమాదేవి, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ జాఫర్, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్‌బాబు మాట్లాడుతూ తమ పిల్లలకు పాలు ఇచ్చే సమయంలో తల్లులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక ప్రదేశాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్షుడు కొండూరు శివప్రసాద్, కార్యదర్శి గాదె ఎల్లారాజు, గంట వేణుగోపాల్, ప్రతినిధులు డాక్టర్ పుష్పేంద్రనాథ్, కె.రాజగోపాల్‌రావు, శివ వెంకటేశ్వర్లు, ఈ.రాజయ్య, రమగిరి రవీందర్, నరసింహారావు, వెంకట నాగరాజు, సాంద్రు శ్రీకాంత్, మన్మోహన్ రెడ్డి, కుమారస్వామి, సదానందం, రమేష్‌బాబు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి వ్యాఖ్యలు సరికాదు



మాట్లాడుతున్న కూరపాటి రమేష్

హన్మకొండ చౌరస్తా: బీసీ రిజర్వేషన్లపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ మేధావుల వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ తెలిపారు. వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ వీరస్వామి అధ్యక్షతన హనుమకొండ కుడా ఆఫీస్ రోడ్డులోని వేదిక జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర శాసనసభలో తీసుకున్న నిర్ణయం చారిత్రకమైందని కొనియాడారు. ఈ సమావేశంలో మండల పరశురాములు, డాక్టర్ కొంతం కృష్ణ, జంగిలి శ్రీనివాసరావు, డాక్టర్ రాములు పాల్గొన్నారు.

పింఛన్ పెంపు హామీని నెరవేర్చాలి



మాట్లాడుతున్న విశ్వనాథ్ మాదిగ

కాజీపేట అర్బన్: ఎన్నికల సమయంలో వికలాంగులు, ఇతర పింఛన్‌దారులకు పింఛన్ పెంచుతామని ఇచ్చిన ఎన్నికల హామీని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఎమ్మెస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వైకే.విశ్వనాథ్‌మాదిగ డిమాండ్ చేశారు. 31వ డివిజన్ పరిధి న్యూశాయంపేటలోని పద్మశాలి భవన్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, వీహెచ్‌పీఎస్ అనుబంధ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగులకు రూ.4,016 నుంచి రూ.6వేలు, చేయూత పింఛన్ రూ.2016 నుంచి రూ.4 వేలు పెంచుతూ ఇవ్వాలని కోరారు. ఈ నెల 29వ తేదీన మందకృష్ణ మాదిగ నేతృత్వంలో సన్నాహక సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సందె కార్తీక్ మాదిగ, వంగూరి ఆనందరావు మాదిగ, కందుకూరి సోమన్న మాదిగ, బోడ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

బ్యాంకు లావాదేవీలను బహిర్గతం చేయాలి

హన్మకొండ చౌరస్తా: బ్యాంకుల్లో జరుగుతున్న అన్ని వ్యవహారాలను ఎప్పటికప్పుడు అధికారులు స్వచ్ఛందంగా బహిర్గతం చేయాలని చెన్నైలోని రిజర్వు బ్యాంకు అధికారులను వినియోగదారుల మండలి జాతీయ ప్రతినిధులు సాంబరాజు చక్రపాణి, మొగిలిచర్ల సుదర్శన్ కోరారు. ఈ మేరకు పలు అంశాలపై ఆర్‌బీఐ అధికారులకు మంగళవారం ఫిర్యాదు దాఖలు చేశారు. గడిచిన రెండు నెలల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కొన్ని బ్యాంకుల్లో నకిలీ బంగారం, నకిలీ ఆస్తి పత్రాలు, నకిలీ పాసు పుస్తకాలను తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారని ఆయా బ్యాంకుల మేనేజర్లు వినియోగదారులపై ఫిర్యాదుల చేస్తున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.

మెట్టుగుట్టపై ముగిసిన పవిత్రోత్సవాలు

మడికొండ: మెట్టుగుట్ట సీతారామచంద్ర స్వామి ఆలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఆగమ సలహాదారు పవన్‌కుమార్, అర్చకుల మంత్రోచ్ఛరణల మధ్య ఉదయం 8గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహం, అగ్ని ఆరాధన, ఉక్త హోమం, శ్రీవారి స్నపన తిరుమంజనం, పవిత్ర అభిమంత్రణ, సమర్పన, నీరాజనం, కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రామాలయం కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ, శివాలయం కార్యనిర్వాహణాధికారి శేషుభారతి, అర్చకులు పరాశరం విష్ణువర్ధనాచార్యులు, రాగిచేడు అభిలాష్‌శర్మ, పారుపల్లి సత్యనారాయణశర్మ పాల్గొన్నారు. ఈనెల 25వ నుంచి శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు కార్యనిర్వహణాధికారి శేషుభారతి ఒక ప్రకటనలో తెలిపారు.

‘బనకచర్ల పూర్తిచేస్తే తెలంగాణ ఎడారే’

కేయూ క్యాంపస్: ఏపీలో నిర్మించబోయే బనకచర్ల ప్రాజెక్టు పూర్తిచేస్తే తెలంగాణ ఎడారిగా మారుతుందని కాకతీయ యూనివర్సిటీ బీఆర్‌ఎస్‌వీ ఇన్‌చార్జ్ డాక్టర్ జెట్టి రాజేందర్ అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మించటం వలన తెలంగాణకు జరిగే నష్టంపై యూనివర్సిటీలోని ఇంగ్లిష్, ఫార్మసీ విభాగాల విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద జలాల్లో తెలంగాణ వాటా తేల్చకుండా ఏపీ ప్రభుత్వం ఒత్తిడితో కేంద్రం బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చే కుట్ర జరుగుతోందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ బాధ్యులు కందికొండ తిరుపతి, వస్త్రం అనిల్, సురేష్, వినయ్, రాజేష్, ప్రభు, నిఖిల్ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

మడికొండ: రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్‌ను 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన ఆదేశించారు. మడికొండలోని ఆదర్శ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకట్‌రావు, బొల్లికొండ వినోద్, కరుణాకర్, గడ్డం మహేందర్, కిరణ్, భాస్కర్, రాజయ్య పాల్గొన్నారు.

శాకంబరీ మాతగా ఎల్లమ్మతల్లి

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడి శివారులోని రేణుకాఎల్లమ్మ తల్లిని కూరగాయలతో శాకంబరీ మాతగా ప్రత్యేక అలంకరించి భక్తులు మంగళవారం పూజలు చేశారు. ఆషాఢ మాసంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకుడు శంకరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పసుపు, కుంకుమలు కలిపిన నది జలాలతో అభిషేకాలు నిర్వహించారు. రంగురంగుల చీరలతో అమ్మవారి మూలవిరాట్‌ను సుందరంగా అలంకరించారు. పలువురు మహిళలు బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు. బొల్లికొండ యాదగిరి, బుర్ర శ్రీనివాస్, చిర్ర విజయ, గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

ఖిలా వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో కరీమాబాద్‌కు చెందిన కొండమీది రాజన్‌బాబు తల్లి అనంతమ్మ, తూర్పుకోటకు చెందిన నలివేల హనుమంతు, జర్నలిస్టు శ్యాంసుందర్ సతీమణి మృతి చెందారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం పరామర్శించారు. మంత్రి వెంట గోపాల నవీన్‌రాజు, మీసాల ప్రకాశ్, బాసాని శ్రీనివాస్, మేడిది మధుసూదన్, ముస్కమల్ల సుధాకర్, కార్పొరేటర్ అరుణ తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకుల పరామర్శ

ఖిలా వరంగల్: వరంగల్‌లోని 38వ డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వేల్పుల నందుయాదవ్ తండ్రి సంతోష్‌యాదవ్, బండి మహేష్ తల్లి కళావతి ఇటీవల మృతి చెందారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ మంగళవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీజేపీ నాయకులు అంకాల జనార్దన్, సోషల్ మీడియా కన్వీనర్లు రతన్, ఇనుముల అరుణ్, చంద్రమోహన్, అపురూప రజనీష్, మున్నా, సాయి అభిషేక్, తాళ్లపెల్లి రమేష్, తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్‌నగర్ పాఠశాలలో శ్రమదానం

న్యూశాయంపేట: 14 డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతెయాజ్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రమదానం చేశారు. పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించారు. ఈ సందర్భంగా పాఠశాలకు నేమ్‌బోర్డును బహూకరిస్తానని ఇంతియాజ్ తెలిపారు. హెచ్ఎం భద్రు నాయక్, రాజేందర్, భిక్షపతి, కుమార్, రవి, అంజయ్య, భరత్, సుధీర్, మధు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో వ్యవసాయ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న డీన్ మాలతి

వరంగల్ స్పోర్ట్స్: ఈ నెల 16నుంచి 20వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌చూర్‌లోని బల్బీర్‌సింగ్ జునేజా ఇండోర్ స్టేడియంలో జరిగిన సీనియర్ కిక్ బాక్సింగ్ పోటీల్లో వరంగల్ ములుగురోడ్డు సమీపంలోని వ్యవసాయ విద్యా కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారని హనుమకొండ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి సిరిగిరి తిరుపతి తెలిపారు. పత్తి వెంకటసాయి, జాడి మాధవి, కొమ్ము భవ్యశ్రీ కాంస్య పతకాలు సాధించినట్లు వివరించారు. ఈ మేరకు వారిని వ్యవసాయ కళాశాల డీన్ మాలతి, కిక్ బాక్సింగ్ సంఘం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, మహిపాల్, కోశాధికారి శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

జేఈఈ ర్యాంకర్‌కు సన్మానం



వేదశ్రీని అభినందిస్తున్న కరస్పాండెంట్, తదితరులు

ఖిలా వరంగల్: ఇటీవల ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ జాతీయ స్థాయి పరీక్షల్లో నగరంలోని కరీమాబాద్‌లోని న్యూ కొటిల్యాస్ సెయింట్ ఆమస్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని వేదశ్రీ 7,210 ర్యాంకు సాధించి ఉత్తరాఖండ్‌లోని రూర్కీ ఐఐటీలో బయోటెక్నాలజీలో సీటు సాధించారు. ఈమేరకు ఆ విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్, ఉపాధ్యాయులు మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కోడం సబిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారిపై విచారణ



రైతులతో మాట్లాడుతున్న బాలకృష్ణ

హసన్‌పర్తి: ఆరోపణలు ఎదుర్కొంటున్న భీమదేవరపల్లి మాణిక్యపురానికి బదిలీ అయిన పశువైద్యాధికారి క్రాంతికుమార్‌పై శాఖాపరమైన విచారణను మంగళవారం ప్రారంభించారు. హసన్‌పర్తి పశువైద్యశాఖలో వరంగల్ జాయింట్ డైరెక్టర్ బాలకృష్ణ, భూపాలపల్లి ఏడీ గోపాల కృష్ణమూర్తి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వాంగ్మూలం సేకరించారు. ఈ సందర్భంగా విచారణాధికారి బాలకృష్ణ మాట్లాడుతూ విచారణ నివేదికను రాష్ట్ర పశు సంవర్ధకశాఖ సంచాలకులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకదారుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ దూడయ్య, రైతులు పాపిశెట్టి మహేందర్, వెంకటేశ్వర్లు, ముకుందం, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి

● ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

హన్మకొండ: పార్టీలకు అతీతంగా ప్రతీ కాలనీని అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ అశోక కాలనీలో మంగళవారం పర్యటించారు. ఈ మేరకు స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, 57వ డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్ యాదవ్, అశోక కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు చింత శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి సర్వోత్తంరెడ్డి పాల్గొన్నారు.

కాజీపేట అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

కాజీపేట: గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పూర్తిగా వెనుకబడిపోయిన కాజీపేట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమిడిలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కార్పొరేటర్లు రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ, భద్రకాళి దేవాలయ పాలక మండలి సభ్యుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆర్‌ఎంపై దాడి అమానుషం



విజయభానును పరామర్శిస్తున్న మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు

హన్మకొండ: ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్‌పై బయటి వ్యక్తులు దాడి చేయడం అమానుషమని మాదిగ ఉద్యోగుల సమాఖ్య వరంగల్ రీజియన్ ఇన్‌చార్జ్ గడ్డం తిరుపతి అన్నారు. దాడిని ప్రోత్సహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. హనుమకొండలోని వరంగల్ రీజియన్ కార్యాలయంలో ఆర్‌ఎం విజయభానును మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు మంగళవారం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఆర్‌ఎం డి.విజయభాను.. కార్మికుల పక్షపాతిగా పేరుతెచ్చుకున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ బొడ్డు దయాకర్, నాయకులు కుమ్మరి రాజయ్య, ఆకారపు మురళి, తోట శ్రీనివాస్, మంద రాజు, బండారి కుమార్, ప్రభాకర్, కరుణాకర్, రవి, సదానందం, అనిల్, కార్తీక్, రమేష్, సంపత్, చిరంజీవి పాల్గొన్నారు.

నిత్యం అందుబాటులో ‘సఖి’ సేవలు



సదస్సులో మాట్లాడుతున్న హైమావతి

● సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హైమావతి

కాజీపేట అర్బన్: బాధిత మహిళలు, బాలికలను ఆదుకునేందుకు సఖి వన్‌స్టాప్ సెంటర్ 24గంటల పాటు అందుబాటులో ఉంటుందని సఖి వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ పేర్వారం హైమావతి తెలిపారు. హనుమకొండ ఎక్సైజ్‌కాలనీలోని సఖి సెంటర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సఖి సేవల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సఖి వన్‌స్టాప్ సెంటర్ ఐదు రకాల సేవలను అందిస్తోందని తెలిపారు. గృహ హింస, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులకు గురువుతున్న బాధిత మహిళలకు ఉచిత కౌన్సెలింగ్, వైద్యం, న్యాయ, పోలీస్ సహాయంతో పాటు తాత్కాలిక వసతి అందజేస్తున్నట్లు వివరించారు. మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఆపదలోని మహిళలు టోల్‌ఫ్రీ నంబర్ 181కు సమాచారం అందిస్తే తక్షణ రక్షణ చర్యలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో సఖి సెంటర్ సిబ్బంది శ్రీదేవి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలి



ధర్నా చేస్తున్న నాయకులు, గుడిసెవాసులు

న్యూశాయంపేట: ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి, మౌలిక వసతులు కల్పించాలని ఎంసీపీఐ(యూ) వరంగల్ జిల్లా కార్యదర్శి పి.రమేష్ డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో పేదలతో కలిసి వరంగల్ కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. గుడిసెవాసులపై గత ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేయాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ విశ్వప్రకాశ్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు మాలోతు సాగర్, రామస్వామి, ప్రతాప్, రాగసుధ, సంధ్య నాయకులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదుగురికి జైలు

55 మందికి రూ.69,500 జరిమానా

కాజీపేట: కాజీపేట పట్టణంలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఐదుగురికి రెండు రోజుల జైలుశిక్ష, 55 మందికి రూ.69,500 జరిమానా విధిస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిన్నప్ప మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఇన్‌స్పెక్టర్ వెంకన్న కథనం ప్రకారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు సిబ్బంది డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా మోతాదుకు మించి మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 60 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు. ఈ మేరకు న్యాయమూర్తి తీర్పును వెలువరించగా, మిడిదొడ్డి రాజు, గడ్డం రామకృష్ణ, భూపతి సాయికిరణ్, గూబ సాయిరం, కక్కెర్ల రంజిత్ కుమార్‌కు జైలుశిక్ష విధించగా, హుజురాబాద్ సబ్‌జైలుకు తరలించినట్లు సీఐ వివరించారు.

దాశరథి కృష్ణమాచార్యకు ఘన నివాళి



నక్కలగుట్టలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులకు సర్టిఫికెట్లు, షీల్డ్‌లు అందజేస్తున్న మంత్రి కొండా సురేఖ



కేయూ తెలుగు విభాగంలో దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



హనుమకొండ హనుమాన్‌నగర్ కాలనీలో..

తెలంగాణ వైతాళికుడు దాశరథి కృష్ణమాచార్య అని పలువురు కొనియాడారు. దాశరథి జయంతిని నగర వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి, తన పద్యాల ద్వారా ప్రజలను దాశరథి చైతన్యవంతం చేశారని గుర్తుచేశారు. - సాక్షి నెట్‌వర్క్

ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు చర్యలు

న్యూశాయంపేట: ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వరంగల్ కలెక్టర్ సత్యశారద అన్నారు. కలెక్టరేట్‌లో అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గత మూడేళ్లల్లో 4,668 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు ద్వారా 1,472 మంది రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు. జిల్లా అధికారులు రాంరెడ్డి, శ్రీనివాస్‌రావు, అనురాధ, నీరజ, కౌసల్యాదేవి, తదితరులు పాల్గొన్నారు.

నేడు మహాలక్ష్మి సంబురాలకు ఏర్పాట్లు

ఆర్టీసీ మహాలక్ష్మి వేడుకలపై మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సత్యశారద సమావేశం నిర్వహించి సూచనలిచ్చారు. వరంగల్ ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం నిర్వహించే సంబురాలకు మంత్రి కొండా సురేఖ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా అధికారులు రాంరెడ్డి, కౌసల్యాదేవి, వరంగల్-1 డిపో మేనేజర్ అర్పిత తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

(రిజిస్ట్రేషన్ దస్తావేజు కలిపించుట లేదు)

[illegible] శ్రీమతి [illegible] Late [illegible] వయస్సు: 60 [illegible] 25-4-16 [illegible] సర్వే నెం. 466 లో [illegible] 150-00 [illegible] డాక్యుమెంట్ నెం. 8661/1994, ద్వారా తేదీ: 29-12-1994 [illegible]

[illegible] సర్వే నెం. 13, [illegible] సర్వే నెం. 466 లో [illegible] 150-00 [illegible] ప్లాట్ నెం. 14, [illegible] ప్లాట్ నెం. 12, [illegible] 16-0 [illegible]

తేది: 22-07-2025

ఇట్లు సం/- (సి.హెచ్. ఆగా రెడ్డి)

అడ్వకేట్ - నోటరి

నక్కలగుట్ట, ఎస్బీఐ [illegible] ఎదురుగా, హన్మకొండ, హనుమకొండ జిల్లా. సెల్: 9490380382